క్లుప్తంగా

పాఠశాలకు ప్రింటర్ బహూకరణ



ప్రింటర్‌ను ప్రారంభిస్తున్న ఎంఈవో శేషు

గణపవరం: పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం ఎంతైనా అవసరమని గణపవరం ఎంఈవో పుచ్చల శేషు అన్నారు. గణపవరం మండలం కాశిపాడు నెం.2 పాఠశాలకు దాతల సహకారంతో సమకూర్చిన ప్రింటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో దాతలు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు భాగస్వాములవడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిక్కాల కృష్ణ, జి.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

వీఆర్వోల సంఘం అధ్యక్ష కార్యదర్శులకు సత్కారం

పెదపాడు: ఏలూరు జిల్లా వీఆర్వోల సంఘం అధ్యక్ష కోశాధికారులుగా నియమితులైన వట్లూరు గ్రామ రెవిన్యూ అధికారులు రామానుజం శ్రీరామచంద్రమూర్తి (రాంబాబు), దామరాజు రవికుమార్‌లను పెదపాడు మండల గ్రామ రెవిన్యూ అధికారులు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవిన్యూ సంఘ డివిజన్ నాయకులు, మండల నాయకులు ఎస్. వెంకటేశ్వరరావు, జీ. ప్రభాకరరావు, బీ. కోటేశ్వరరావు, మండల అధ్యక్షుడు కే నజరాజ న్దాసు, పీ అజయ్, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంగానమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ



గంగానమ్మకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదవేగి : పెదవేగి మండలంలోని పెదకడిమి గ్రామ దేవత గంగానమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్స కార్యక్రమంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు పూర్ణకుంబంతో అబ్బయ్యచౌదరికి స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందించిన గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు దుశ్శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కొప్పాక సొసైటీ చైర్మన్ చల్లగొళ్ళ భూస్వామి, పర్వతనేని నాగయ్య, తాతయ్య, పర్వతనేని కృష్ణారావు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యాపారవేత్త మృతి

దెందులూరు: వ్యాపారవేత్త, విజయ పేపర్ మిల్లు అధినేత వడ్లపట్ల సుధాకర్‌బాబు బుధవారం తెల్లవారుజామున కొవ్వలిలోని ఆయన స్వగృహంలో గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల పట్టణంలోని పలువురు నివాళులర్పించారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

కంటి సమస్యలపై నిర్లక్ష్యం తగదు

గణపవరం: ఎంతోసున్నితమైన కంటికి సంబంధించిన సమస్యలపై నిర్లక్ష్యం వహించకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని గణపవరం పీహెచ్‌సీ వైద్యాధికారులు సంతోష్, కిరణ్మయి అన్నారు. గురువారం గణపవరం మండలం జల్లికొమ్మర సచివాలయం పరిధిలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి ఆరోగ్యానికి సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆహారం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో జాలాది విల్సన్, సర్పంచ్ కురెళ్ల వెంకటరత్నం , ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

రక్తహీనతతో ఆరోగ్య సమస్యలు

గణపవరం: రక్తహీనతతో అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని, తలనొప్పి, శ్వాస సంబంధిత వ్యాధులు, తీవ్ర అలసట వంటి సమస్యల వల్ల విద్యార్థులు చదువులో వెనుకబడతారని అందువల్ల ప్రతి విద్యార్థి ఐరన్‌ఫోలిక్ యాసిడ్ మాత్రలు తప్పక వేసుకోవాలని పీహెచ్‌సీ వైద్యాధికారి సంతోష్‌నాయుడు అన్నారు. గురువారం రాష్ట్రీయ బాల స్వస్థ్ కార్యక్రమంలో భాగంగా అర్ధవరం, కాశిపాడు ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

గణపవరం: సరిపల్లి విద్యుత్ ఉప కేంద్రం పరిధిలోని గణపవరం, సరిపల్లె, చినరామచంద్రపురం, జగన్నాధపురం ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని డిఈ ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు.

పాలవెల్లువతో ఆర్థిక స్వావలంబన

దెందులూరు: అన్ని రంగాలతో పాటు పాల ఉత్పత్తుల ద్వారా కూడా మహిళలకు ఆర్థికాభివృద్ధి స్వావలంబన లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న పాల వెల్లువ పథకాన్ని ప్రోత్సహిస్తుంది. దెందులూరు నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో వలంటీర్లు ఈ దిశగా సర్వే పూర్తి చేశారు. ప్రాథమికంగా దెందులూరు, పెదవేగి మండలాల్లో పాలవెల్లువ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దెందులూరు మండలంలో దెందులూరు, కొవ్వలి, పోతునూరు, సత్యనారాయణపురం ,మేధినరావుపాలెం గ్రామాల్లో 230 మంది రైతుల నుంచి పాల సేకరణ జరుగుతుంది. పెదవేగి మండలంలో న్యాయంపల్లి, కే.కన్నాపురం గ్రామాల్లో 55 లీటర్ల పాలు సేకరణ జరుగుతుంది. ఒక లీటరుకు వెన్న శాతాన్ని బట్టి రూ.85.80 పైసలను రైతుల ఖాతాలకు నెలలో 5వ తేదిన, 15వ తేదిన, 25వ తేదిన నగదుగా నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తున్నారు. మహిళా రైతులు సైతం పాలకు గిట్టుబాటు ధర రావడంతో క్రమేపి పాలు అమ్మకంపై ఆసక్తిని కనబరుస్తున్నారు. ఈ పథకం పర్యవేక్షణకు సెక్రటరీ, 11 మంది ప్రామోటర్లు రైతులను మోటివేట్ చేస్తారు. గ్రామగ్రామాన పాలసేకరణ కార్యక్రమాన్ని సీఏలు, పశుసంవర్ధక శాఖ, విలేజ్ అసిస్టెంట్లు, ఏపీఎంలు, ఎంపీడీఓలు ఈ పథకాన్ని పర్యవేక్షిస్తున్నారు. మరింత మంది పాలు అమ్మకంలో భాగస్వామ్యం అయ్యేందుకు ప్రతి వారం గ్రామ శివారు ప్రాంతాల్లో అవగాహన సమావేశాలను నిర్వహిస్తున్నారు.



పాలుపోస్తున్న మహిళా రైతులు



వెన్న శాతం తెలిపే యంత్రం

వరం లాంటిది



అన్ని ఆదాయ మార్గాలతో పాటు పాల ఉత్పత్తుల ద్వారా కూడా ప్రభుత్వం మహిళా రైతులను ప్రొత్సహించి ఆర్థిక చేయూతనందించడం ఈ పథకం లక్ష్యం. పాలవెల్లువ పథకంలో భాగస్వాములు కావడానికి రైతులు ఆసక్తిని కనబరుస్తున్నారు. – రాంబాబు, కోఆర్డినేటర్

ప్రభుత్వ తోడ్పాటు బాగుంది



గ్రామీణ ప్రాంతాల్లో పాలు సేకరించి నెలకు మూడు రోజులు నగదును తమ బ్యాంకు ఖాతాలకు జమ చేస్తున్నారు. నగదు చెల్లింపు సక్రమంగా జరుగుతుంది. మహిళలు పాల అమ్మకాలపై ఆసక్తి కనబరుస్తున్నారు.
– ఐనంపూడి రత్నమాల, లబ్ధిదారురాలు, దెందులూరు

3 రోజుల్లో నగదు చెల్లిస్తున్నారు



ఒక్కొక్క లీటరుకు వెన్న నిర్ధారణ అనంతరం శాతాన్ని బట్టి రూ.85.80పైసలు ధర చెల్లిస్తున్నారు. వెన్న నిర్ధారణ వెంటనే స్లిప్పులు ఇస్తున్నారు. నెలలో మూడు రోజులు నగదు చెల్లింపు చేస్తున్నారు.
– రెడ్డి పద్మజ, లబ్ధిదారురాలు, దెందులూరు

సీఎం మహిళా పక్షపాతి



అన్ని పథకాలతోపాటు పాల వెల్లువ పథకంలో మహిళా రైతులను భాగస్వామ్యం చేయడం సంతోషంగా ఉంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మహిళాపక్షపాతి ప్రభుత్వం అని, అలాగే ప్రభుత్వం నుంచి మరింత ప్రొత్సాహం లభిస్తుందని భావిస్తున్నాము. – జీ. వెంకట నాగలక్ష్మి, కొవ్వలి

నేడు కన్వీనర్లు, గృహ సారథుల ఆత్మీయ సమావేశం

భీమడోలు: భీమడోలులోని వీసీ కన్వెన్షన్ హాల్ నందు ఈనెల 10వ తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్ల ఆత్మీయ సమావేశం జరుగుతుందని భీమడోలు వైసీపీ మండల కన్వీనర్ రావిపాటి సత్య శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావులు తెలిపారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సమావేశంలో వారికి దిశానిర్దేశకం చేస్తారన్నారు. భీమడోలు, పోలసానిపల్లి, అంబర్‌పేట, సూరప్పగూడెం గ్రామాల్లోని సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు విధిగా హాజరు కావాలని కోరారు. వారితో పాటు ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు హాజరు కావాలని వారు కోరారు.

13 నుంచి భీమడోలు రైల్వేగేటు మూసివేత

భీమడోలు: భీమడోలు, పూళ్ల రైల్వే స్టేషన్ల మధ్య గల 361 నెంబర్ గల భీమడోలు రైల్వే ట్రాక్ అత్యవసర మరమ్మతులు చేపడుతున్న కారణంగా భీమడోలు గేటును ఈనెల 13వ తేదీ సోమవారం ఉదయం 7 గంటల నుంచి 15వ తేదీ బుధవారం సాయంత్రం 5 గంటల వరకు మూసి వేస్తున్నట్లు సంబంధిత రైల్వే అధికారులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గేటు మూసి వేస్తున్న నేపథ్యంలో జాతీయ రహదారి నుంచి భీమడోలు, ద్వారకాతిరుమల వెళ్లే వాహనదారులు, పాదచారులు, రైతులు, పాడి రైతులు ప్రత్యామ్నయ మార్గాల ద్వారా రాకపోకలు సాగించి సహకరించాలని ఆయన పేర్కొన్నారు.

సొంతింటి కలను సాకారం చేసుకోవాలి

భీమడోలు: రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు.. అందరికీ ఇళ్లు పథకంలో పట్టాలు పొందిన లబ్ధిదారులకు పావలా వడ్డీకి రుణాలను అందించే విషయంలో డ్వాక్రా సంఘాల ప్రతినిధులు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని భీమడోలు ఎంపీడీవో జీఎల్ఎస్‌వీ రాఘవన్ అన్నారు. భీమడోలు, గుండుగొలను, పూళ్ల గ్రామాల్లో గురువారం సచివాలయ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డ్వాక్రా సంఘాల ప్రతినిధులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో జగనన్న లేఅవుట్లలో చింకా ఇళ్లు నిర్మించుకొని లబ్ధిదారులకు ఈ నెల 20వ తేదీలోగా బ్యాంకుల నుంచి రూ.35వేల రుణాన్ని పావలా వడ్డీకి అందజేయాలన్నారు. అదే విధంగా బేస్‌మెంట్ స్థాయిలో ఉండి అర్హులైన వారికి రూ.35వేల రుణాన్ని ఈనెల 30వ తేదీలోగా అందించాలన్నారు. ఇళ్ల నిర్మించుకుంటూ డ్వాక్రా రుణానికి అర్హత గల సంఘాలన్నింటికి మే నెలాఖరు నాటికి అందజేయాలన్నారు. మండల వ్యాప్తంగా 2,231 ఇళ్లలో 924 గృహ నిర్మాణాలు పూర్తి కాగా మిగిలిన వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఈ ఉగాది నాటికి 1500 గృహ ప్రవేశాలు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. ప్రభుత్వం ఇళ్ల నిర్మించుకునేందుకు ప్రోత్సహిస్తుందని, అయినప్పటికీ స్పందించకుంటే వారి పట్టాలు రద్దు చేయాలని రెవెన్యూ శాఖకు సిఫారసు చేస్తామన్నారు. లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పి.సురేష్‌కుమార్, గ్రామకార్యదర్శులు ఎన్.ఠాగూర్, సూర్యకుమార్, మురళీకృష్ణ, ఇంజనీరింగ్ సిబ్బంది, డ్వాక్రా ప్రతినిధులు పాల్గొన్నారు.



భీమడోలులో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో జీఎల్ఎస్‌వీ రాఘవన్

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

పెదపాడు: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 4న విజయవాడ నగర ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టరు మున్నంగి నాగరాజు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా గురువారం ఏపూరు గ్రామంలో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బీజేపీ చేస్తున్న నమ్మక ద్రోహంపై ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో మార్చి 27న, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో మార్చి 28న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తనగాల శేఖర్, ఎంఎస్‌పీ జిల్లా కన్వీనర్ బయ్యారపు రాజేశ్వరరావు, ఎంఎస్‌పీ దెందులూరు ఇన్‌చార్జి మద్దాల తిరుపతిరావు, ఎంఎస్‌పీ నాయకులు అయినవర్తి మాధవరావు, పసిరిపోగు బాలరాజు, మాజీ ఎంపీపీ నిమ్మకూరి కిరణ్‌కుమార్, దుడ్డు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పెదపాడు మండలంలోని ఏపూరులో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

ఆర్థిక సాయం అందజేత

భీమడోలు: ఓ నిరుపేద మహిళకు డయాలసిస్-ఫిస్టుల ఆపరేషన్ నిమిత్తం గురువారం ఆర్థిక సాయం చేసి నూతన వస్త్రాలు బహూకరించి పోలసానిపల్లి సర్పంచ్ షేక్ రహీమాబేగం హసేనా మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామంలోని 12వ వార్డుకు చెందిన 20 సంవత్సరాల కలిగిన సంగెం మరియమ్మకు ఇద్దరు చిన్నపిల్లలు. ఆమెకు రెండు కిడ్నీలు పాడైన నేపథ్యంలో ఆమె వారానికి రెండు, మూడు సార్లు ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకుంటుంది. అయితే మెడ ద్వారా డయాలసిస్ చేయించుకోవడం అతికష్టంగా మారింది. చేతి ద్వారా డయాలసిస్ చేయించుకునేందుకు ఖర్చు అవుతుందని డాక్టర్లు మరియమ్మ భర్తకు తెలియజేసారు. దీనితో దిక్కుతోచని స్థితిలో ఉన్న మరియమ్మ భర్త సర్పంచ్ షేక్ రహీమాబేగం హసేనాకు తమ గోడును విన్నవించుకున్నారు. స్పందించిన సర్పంచ్ విజయవాడలోని ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకంలో ఫిస్టుల ఆపరేషన్‌కు ఏర్పాట్లు చేయించి అవసరమైన స్కానింగ్ ఖర్చులకు ఆర్థిక సాయం చేసారు. ఆమెకు నూతన వస్త్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అంబటి దేవీ నాగేంద్ర ప్రసాద్, వలంటీర్ వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



డయాలసిస్ రోగికి నగదు, నూతన వస్త్రాలు అందిస్తున్న సర్పంచ్ షేక్ రహీమాబేగం హసేనా

రైల్వే కన్వెన్షన్‌ను పునరుద్ధరించాలని వినతి



కోటగిరి శ్రీధర్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

దెందులూరు: కోవిడ్ సమయంలో నిలుపుదల చేసిన రైల్వే కన్వెన్షన్ పునరుద్ధరించాలని ఆంధ్ర ప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు, రాష్ట్ర అధ్యక్షుడు వెంపరాల నారాయణమూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జాతీయ సంయుక్త కార్యదర్శి కుకునూరి రామచంద్రరావు ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్‌ను కోరారు. ఈ మేరకు గురువారం ఎంపీ కార్యాలయంలో వినతి పత్రం అందచేశారు. వారి వెంట ఏలూరు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వీ.సన్యాసిరావు, ఏలూరు సంఘ కార్యదర్శి బీ. భాస్కరరావు, అసోసియేషన్ సభ్యులు కావూరి అమ్మేశ్వరరావు, కే. సత్యాజీరావు, వీ. కిషోర్ కుమార్, సీహెచ్ సీతారామ బ్రహ్మం, సీహెచ్ బాపినీడు చౌదరి ఉన్నారు.

డీఈఓ సలీం బాషాకు సన్మానం

దెందులూరు: గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేసి అల్లూరి సీతారామరాజు జిల్లా డీఈఓగా పదోన్నతిపై వెళ్లిన డాక్టర్ సలీం బాషాను గురువారం కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పీడీకేడీ ప్రసాద్ ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందచేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. కళాశాలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.

అన్ని రంగాల్లో మహిళల ముందంజ



నారాయణపురంలో మహిళా ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

ఉంగుటూరు: మహిళా దినోత్సవము సందర్భంగా యూటీఎఫ్, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నారాయణపురం స్కూల్‌లో మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహారావు, ఎంఈవో లక్ష్మినారాయణ,హెచ్ఎం మీరాసాహెబ్, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, సీనియర్ మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా పొదుపు సంఘాల ద్వారా ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్‌ఆఫ్‌చేబ్రోలు అధ్యక్షుడు శీతాలసత్యనారాయణ, యూటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఉనుమల రాంబాబు, డాకి జోగినాయుడు, సీనియర్‌హైస్కూలు ఉపాధ్యాయులు శ్రీదేవి, ఎం.డి నయిమునతార, వి. విజయదుర్గ, కె. వెంకటరమణ, జిలక్ష్మీ కళ్యాణి, టి. అనితకుమారి, ప్రాదమిక పాఠశాల ఉపాధ్యాయులు పి శ్రీదేవి, ఎ.నాగచంద్రిక, కె.సుబ్బలక్ష్మి, పి. మల్లేశ్వరి, బి. రత్నమాల, టి. సంధ్య, యూటిఎఫ్ జిల్లా , మండల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనుబంధ కమిటీలు పార్టీ విజయానికి కృషి చేయాలి

దెందులూరు: వైఎస్సార్‌సీపీ అనుబంధ కమిటీలపై కీలక బాధ్యతను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెట్టారని, రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీ అఖండ విజయానికి కృషి చేయాలని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ అన్నారు. గురువారం ఎంపీ కార్యాలయంలో ఇటీవల నియమితులైన వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు గంటా ప్రసాదరావు, ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు గూడపాటి పవన్‌కుమార్, ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షుడు తేరా ఆనంద్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పద్మావతి గిరిబాబు, పంచాయతీ విభాగం జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, క్రిస్టియన్ విభాగం జిల్లా అధ్యక్షుడు పిల్లా చరణ్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు పాలడుగు మురళీశ్యాం, చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతంశెట్టి సత్యనారాయణ, ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షుడు అహ్మద్ రాజాలు ఎంపీని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అధ్యక్షులను వైఎస్సార్ సీపీ జెండాలు వేసి అభినందించారు. నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం, రాబోయే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అనుబంద కమిటీలు మరింత ఉత్సాహంతో పార్టీకి సేవలందించాలన్నారు. వైఎస్సార్‌సీపీ అనుబంద కమిటీలు ఇప్పటి వరకు ఎనలేని సేవలందించాయని, భవిష్యత్తులో కూడా అదే స్ఫూర్తితో పార్టీ విజయానికి తోడ్పాటు అందించాలని ఎంపీ శ్రీధర్ సూచించారు.



ఎంపీ కార్యాలయంలో ఎంపీ శ్రీధర్‌ను కలిసిన పార్టీ అనుబంద కమిటీల జిల్లా అధ్యక్షులు

గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

పెదపాడు: మండలంలోని డాక్టరు బీఆర్.అంబేడ్కర్ గురుకులం వట్లూరు నందు 2023–24 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశపరీక్ష ద్వారా 5వతరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ డీ మేరీ ఝాన్సీరాణి తెలిపారు. ఆసక్తిగల వారు ఏపీజీపీసెట్ వెబ్‌సైట్ నందు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఫోన్‌నంబర్లు 73308 41503, 97059 21571 సంప్రదించాలని తెలిపారు.

అబ్బులును పరామర్శించిన వాసుబాబు

గణపవరం: వైఎస్సార్‌సీపీ నాయకుడు, జిల్లా వైఎస్సార్‌సీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు మారిశెట్టి అబ్బులు మాతృమూర్తి మారిశెట్టి సుబ్బాయమ్మ మరణించడంతో గురువారం ఎమ్మెల్యే వాసుబాబు వారికుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈయన వెంట గ్రామ పార్టీ నాయకులు ఉన్నారు.

IN THE COURT OF THE I ADDL. DISTRICT JUDGE : ELURU

E.P. No. 01/2018 in O.S. No.151/2014

Between :

Sri Boyapati Purna Chandra Rao ... DHR/ Plaintiff

And

Sri Sikkisetty Veeraswamy ... JDR/ Defendant

పై నెంబరు గ్రంథములో డిక్రీ బాకీ వసూలు కొరకు JDR యొక్క సంపూర్ణ హక్కు భుక్తములో గల ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి ఎదుట ది.24.03.2023వ తేది ఉదయం గం॥ 10:30 నిలకు బహిరంగ వేలం వేయబడును. కావున యావన్మంది పై కోర్టు వారి ఎదుట వేలంలో పాల్గొని పాడుకోవచ్చును.

షెడ్యూలు : పశ్చిమ గోదావరి జిల్లా, దెందులూరు మండలం, భీమడోలు సబ్ రిజిస్ట్రారు యిలాకా, కొత్తగూడెం పంచాయితీ, కొత్తగూడెం గ్రామంలో JDR/ ప్రతివాది సంపూర్ణ స్వార్జిత హక్కు భుక్తములు గల ఆర్.యస్.నెం.22/1 ఎలో ఎ.1.04 సెంట్లు పల్లపు భూమికి హద్దులు : తూర్పు : పుంత, దక్షిణం : బొర్రా ముత్యాలు గారి భూమి, పడమర : కొత్తపల్లి సరేష్ గారి భూమి, ఉత్తరం : పుంత. ఈ హద్దుల మధ్య ఎ.1.04 సెంట్లు పల్లపు భూమి వేలం వేయబడును.

DHR విలువ రూ.8,32,000/-
అమీనా విలువ రూ.15,00,000/-

స్థలం : ఏలూరు తేది : 09.03.2023

అఫ్ను

ఈ. శ్రీనివాసబాబు, ఎ. రవికుమార్, DHR తరుపు న్యాయవాదులు
డోర్.నెం.2, ఎస్.జి.ఓ. కాలనీ, ఆమీనాపేట, ఏలూరు.
ఫోన్ : 08812 - 239498

దెందులూరు సీహెచ్‌సీ త్వరలో ప్రారంభం

దెందులూరు: దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సహకారంతో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మంజూరు చేసిన రూ.2 కోట్ల 75 లక్షల నిధులతో నిర్మాణం పూర్తి చేసుకున్న దెందులూరు సీహెచ్‌సీ త్వరలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతులు మీదుగా ప్రారంభోత్సవం జరగనుందని కమిటీ సభ్యురాలు తొత్తడి వేదకుమారి అన్నారు. గురువారం దెందులూరు సీహెచ్‌సీ సూపరింటెండెంట్ ప్రియదర్శిని అధ్యక్షతన సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ సీహెచ్‌సీలో ఏసీ, జనరేటర్, ఆపరేషన్ థియేటర్ పరికరాలు, రోగులతో వచ్చే వారు కూర్చొవడానికి ఫర్నీచర్ కొనుగోలు చేయడానికి తీర్మానం చేశామన్నారు. గత సమావేశంలో తీర్మానించిన స్టేషనరీ, వాటర్ ప్యూరిట్, ఇన్వర్టర్స్, శానిటేషన్ వర్క్స్ ఇప్పటికే సీహెచ్‌సీలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న గర్భిణీలు, బాలింతలు ఇతర రోగుల వద్దకు వెళ్ళి వైద్యసేవలపై కమిటీ సభ్యులందరూ ఆరా తీశామన్నారు. వైద్యుల సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని, గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ శ్రావణి సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. అనంతరం కమిటీ సభ్యులు తొత్తడి వేదకుమారి, కట్టా ఏసుబాబు, వైద్యులు సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తొత్తడి కృష్ణ, చల్లా మేరీరాజు, వన్నెకూటి క్రీస్తురాజు ఉన్నారు.



దెందులూరు సీహెచ్‌సీలో అభివృద్ధి కమిటీ సమావేశం దృశ్యం

వ్యక్తికి గాయాలు

దెందులూరు: సీతంపేట గ్రామంలో రైలు నుంచి జారిపడి ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం.. కోలముఖం, చామచాయ రంగు కలిగిన వ్యక్తి తలకు తీవ్రంగా గాయం కావడంతో స్థానికులు గమనించి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. 108వాహనంలో ఏలూరు వైద్యశాలకు తరలించారు. మరిన్ని వివరాలకు ఏలూరు రైల్వే ఎస్సై 9440627572లో సంప్రదించాలని కోరారు.

మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి



భీమడోలులో జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్, తదితరులను సత్కరిస్తున్న దృశ్యం

భీమడోలు: నేటి సమాజంలో కుటుంబ వ్యవస్థను కాపాడే బాధ్యత మహిళలపై ఉందని భీమడోలు సీఐ వి.వెంకటేశ్వరరావు అన్నారు. భీమడోలు డైమండ్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భీమడోలులో బుధవారం రాత్రి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డైమండ్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు టీవీ ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీఐ వి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. అనంతరం ఉత్తమ సేవలందిస్తున్న జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్, ఎఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు మద్దుల ఫణిపద్మజ రాజా, మండల చైర్మన్ గుల్ల సూకరాజు, మహిళా కానిస్టేబుల్ దివ్యదీప్తిలకు జ్ఞాపికలను అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి సత్యేంద్ర, ప్రధాన కార్యదర్శి బొబ్బా రమేష్, సభ్యులు మునగంటి మహీధరాచార్యులు, మానస రవీంద్ర, మానవత మండల కోశాధికారి అప్పారావు పాల్గొన్నారు.